కర్నూలు | నంద్యాల
వార్త
23 జనవరి , 2024 మంగళవారం పేజీలు 4

## టిడిపి వైపు ఆకర్షితులవుతున్న యువత..!

**- ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసిన మున్సిపల్ అధికారులు : టీజీ భరత్**

**కర్నూలు న్యూసిటీ, జనవరి 22, ప్రభాతవార్త:** కర్నూలులో యువకులు మొత్తం తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇస్తున్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. జొహరాపురంలోని తప్పెడగేరిలో తిమ్మరాజు బృందం టిజీ భరత్ సమక్షంలో టిడిపిలో చేరారు. టీజీ భరత్ వీరందరికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా టీజీ మాట్లాడుతూ రాష్ట్రంలో దోమలకు రాజధానిగా కర్నూలు నగరం మారిపోయిందన్నారు. నగరంలో ఏటుచూసిన దోమలు దండయాత్ర చేస్తున్నాయన్నారు. కర్నూలు అభివృద్ధి గుర్తించి పక్కనపెడితే కనీసం పారిశుద్ధ్య పనులు కూడ మున్సిపల్ అధికారులు సరిగా చేయడం లేదన్నారు. ప్రజలను పాలించే నాయకులు సరైన వ్యక్తి అవ్వకపోతే ఇలాంటి పరిస్థితులే వస్తాయని భరత్ తెలిపారు. నగర వీధుల్లో దోమల నివారణకు పిచికారి చేయడానికి తమ ఫ్యాక్టరీ నుండి హైపో ద్రావణాన్ని ఉచితంగా ఇస్తానని మున్సిపల్ అధికారులు అవసరమైతే తనను సంప్రదించాలని ఆయన సూచించారు. నగరంలో గత పదిసంవత్సరాలుగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో అందరికి తెలుసన్నారు. టీజీ వెంకటేష్ వారసుడిగా ఆయనలాగే ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చిన తనను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని భరత్ ప్రజలను కోరారు. తప్పెడగేరిలో పార్టీలో చేరిన వారిలో బుజ్జి, వెంకటేష్, చిన్న, మద్దిలేటి, పాల్, ఉపేంద్ర, రాజు, హరి, మధు, కిరణ్, రమేష్, రాజేష్, పాండు, మహేంద్ర, పెద్ద మద్దిలేటి, రాము, గోకారి, శేఖర్, సూరి, మధు, వెంకటేష్ తదితరులున్నారు. ఈకార్యక్రమంలో టిడిపి వార్డు ముఖ్య నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.



## అంతా రామమయం...!

- జగమంత సంబరాలతో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట
- సమాజంలో శాంతి సామరశ్యతతో పాటు అభివృద్ధి, ఐక్యత
- బిజెపి నేత నగరూరు రాఘవేంద్ర ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**రామనామ స్మరణతో దేశం యావత్తు ఉర్రూతలూగింది... అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న తరుణాన్ని పురస్కరించుకొని దేశంలోని అన్ని ప్రాంతాలలో శ్రీరామ నామ జపం మారుమోగింది... వందల ఏళ్ల నిరీక్షణ ఫలితంగా రామయ్య తండ్రి తిరిగి అయోధ్యలో కొలువు తీరాడు... ఇది ఎంతో శుభపరిణామమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర అభిప్రాయపడ్డారు. ఈ అపురూప తరుణం కోసం హిందూ సమాజం ఎంతగానో పరితపించిందని ఆయన అన్నారు.**



**కర్నూలు, జనవరి 22, ప్రభాతవార్త :** అయోధ్యలో బాల రాముడు కొలువుతీరిన మహత్తర సందర్భాన్ని పురస్కరించుకొని జైశ్రీరామ్ అనే నామస్మరణ కర్నూల్ నగరంలో కూడా మారుమోగిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. కర్నూలు నగరంలో ఆయన భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాజకీయాలకు..

2లో

## నీలమేఘశ్యాముడి ప్రాణ ప్రతిష్టం..!

- రామాలయాల్లో కళ్లు జిగేల్ మనిపించేలా వేడుకలు..
- జిల్లా అంతటా రాములోరి విగ్రహాలతో భారీ ర్యాలీలు..
- స్వచ్ఛందంగా తరలి వచ్చిన భక్తులు..
- రామ మందిరం.. కల సాకారం..
- అంతటా పండుగ వాతావరణం..



**"శ్రీరాముడు హిందువులందరికీ ఆరాధ్యదైవం.. భోగ భాగ్యాలను వదిలి అరణ్యవాసంలో ఎన్నో కష్టాలకు ఓర్చి ఆదర్శ పురుషుడిగా నిలిచాడు.. రామాలయం లేని ఊరు ఉండదు.. రాముని ఆరాధించని భక్తుడు లేడు.. సోమవారం అయోధ్యలో నిర్మించిన రామాలయంలో శ్రీరాముడిని ప్రతిష్టించే నేపథ్యంలో ఆ దివ్య ఘట్టం భక్తులందరికీ మహోన్నతం.. మహిమాన్వితం.. అయోధ్యలో జరిగే శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని రామాలయాల్లో శ్రీరాముడి శోభయాత్రను నిర్వహించారు.. 5 వందల ఏళ్లుగా ప్రతి హిందువు కలలుగన్న శ్రీరామ జన్మభూమి అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్టతో ఊరు, వాడ శ్రీరామ తారక మంత్రం జపిస్తోంది.. ముఖ్యంగా జిల్లాలో కొద్ది రోజులుగా అయోధ్య రాముడి అక్షింతల పంపిణి ఇంటింటికి పంపిణీ చేయడం పూర్తి చేసారు.. అంతేకాక శ్రీరాముడి పాదుకలను ఊరేగించి భక్తితో పూజలు చేసారు.. రామాలయాలన్నీ అలంకరించి శుద్ధి చేసారు.. అంతా రామామయం.. జగమంతా రామమయం.. అని భక్త రామదాసు పాడిన పాటలను అక్షరాల నిజం చేస్తూ ప్రజలంతా శ్రీరాముని నామ స్మరణలో తరించించారు"..**

• వివరాలు 2లో



**కోసిగి, జనవరి 22, ప్రభాతవార్త** ఆనాడు రాముడు జన్మించినప్పుడు అయోధ్యలో పండుగ వాతావరణం నెలకొన్నదో లేదో ఎవరికి తెలియదు..కానీ సోమవారం నాడు బాలరాముడు ప్రతిష్టాపన కార్యక్రమంలో యావత్ దేశమే కాకుండా ప్రపంచంలో ఉన్నటువంటి హిందువులందరూ పండుగలా చేసుకున్నారు..

## నేటి నుండి వైయస్ షర్మిలా.. జిల్లాల పర్యటన..!

**: నంద్యాలకు 31న రాక..**



**నంద్యాల, జనవరి 22, ప్రభాతవార్తప్రతినిధి** నూతనంగా ఎపి పిసిసి అధ్యక్షురాలుగా బాధ్యతలు తీసుకున్న వైయస్ షర్మిలా నేటినుండి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ కన్వీనరు బాబుయాదవ్ చెప్పారు. అందులో బాగంగా నెల 31వ తేదినఅమె నంద్యాలకు రానున్నారు. 23న శ్రీకాకుళం పార్వతీపురము,మన్యం విజయనగరము జిల్లాలో 24న విశాఖపట్టణము అల్లూరిసీతారామరాజు, అనకాపల్లి ,25న కాకినాడ, డాక్టరు బిఆర్అంబేత్కరు కోనసీమ వేస్ట్ గోదావరి ,26న ఈస్ట్గోదావరి ఏలూరు, ఎన్టిఆర్జిల్లాలు, 27న కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాలు, 28న బాపట్ల,ప్రకాశం, పొటి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఈ నెల 30 సత్యతసాయి జిల్లా అనంతపురము కర్నూలు, 31న కడప ,నంద్యాల జిల్లాలోషర్మిలా పర్యటించనున్నారని బనగానపల్లె కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాలుయాదవ్ చెప్పారు.

## ఘనంగా శ్రీ అభయ రాముల విగ్రహం ఆవిష్కరణ

- శ్రీరాముల నామంతో మారుమ్రోగిన మంత్రాలయం
- శోభాయాత్రలో పాల్గొన్న ఎంఎల్ఏ



**మంత్రాలయం, జనవరి 22, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో శ్రీ అభయ రాముల విగ్రహ ఆవిష్కరణ సోమవారం ఘనంగా జరిగింది. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రాలయంలో శ్రీరాముడి శోభాయాత్ర రమణీయంగా సాగింది. జైశ్రీరామ్ నినాదాలతో మంత్రాలయం మారుమ్రోగింది. ముందుగా పీఠాధిపతి శ్రీ యోగీంద్ర మంటపంలో శ్రీ రాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామస్తులు, భక్తులమధ్య స్వామివారి పల్లకిని తుంగభద్ర నదీతీరం, వెంకటేశ్వరస్వామి, రామలింగేశ్వర స్వామి, ఆంజనేయస్వామి, మారికాంబదేవి దేవాలయాల ముందుగా పంచాయతీ కార్యాలయం వద్దనుండి ఎంటిఆర్ సర్కిల్, స్టేట్బ్యాంకు మీదుగా నాగలదిన్నె రోడ్డుగుండా రామచంద్రనగర్లోకి ప్రవేశించి వాల్మీకి విగ్రహం మీదుగా హైస్కూల్ నుండి రాఘవేంద్రనగర్ లోకి ప్రవేశించి వినాయక సర్కిల్ ప్రధాన రహదారి గుండా రాఘవేంద్ర సర్కిల్ నుండి శ్రీమఠం వరకు ఊరేగింపు నిర్వహించారు. రాఘవేంద్ర సర్కిల్లో ఎంఎల్ఏ వై. బాలనాగిరెడ్డికి పీఠాధిపతి పూలమాల వేసి సత్కరించారు. చేశారు. ఈ యాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐలు ఎరిషావలి, ప్రసాద్ ఎస్ఐలు వేణుగోపాల్రాజు, కిరణ్బాబు, సతీష్ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్కె శ్రీనివాసరావు, వెంకటేష్జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, సర్పంచ్ భీమయ్య, ఉపసర్పంచ్ పరమేష్, నాయకలు మల్లికార్జున, వైస్ ఎంపిపి రాఘవేంద్ర పాల్గొన్నారు.

## ఆర్టీఓ చెక్పోస్ట్పై.. ఏసీబీ రైడ్

**: రూ.2.02 లక్షల నగదు సీజ్**
**: ఎంవీఐ సునీల్ కుమార్పై కేసు నమోదు**

**కర్నూలు, జనవరి 22, ప్రభాతవార్త :** ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ఆర్టీవో చెక్పోస్ట్పై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో రూ 2.2 లక్షల నగదును సీజ్ చేయడంతో పాటు కేసు నమోదు చేశారు. కర్నూలు జిల్లాలో ఆర్టీవో అధికారులపై ఈ మధ్యకాలంలో అవినీతి ఆరోపణలు అధికమయ్యాయి. ఫిర్యాదులు అందాయి. డ్రైవింగ్ లైసెన్స్ మొదలు ఇతర సేవలకు పెద్ద మొత్తంలో లంచాలు తీసుకుంటున్నారని, ప్రైవేటు వ్యక్తులను పనిలో పెట్టుకుని భారీగా దండుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఏసీబీ డిఎస్పి వెంకటాద్రి ఆధ్వర్యంలో కర్నూలు పరిధిలోని అలంపూర్ ఆర్టీఓ చెక్ పోస్ట్ పై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఆ సమయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె.సునీల్ కుమార్ విధుల్లో ఉన్నాడు. ఆ సమయంలో ఏసీబీ అధికారులు ఒక్కసారిగా దాడులు చేసి వారి వద్ద ఉన్న నగదును స్వాధీనపరుచుకున్నారు. ఈ తనిఖీలలో పెద్ద మొత్తంలో నగదును ఏసీబీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కొంత మొత్తానికి మాత్రమే లెక్కలు చూపించగా... రూ. 2,02,890 కి లెక్కలు చూపించలేకపోయారు. దీంతో ఆ మొత్తం అక్రమ వసూలుగా నిర్ధారించి సీజ్ చేశారు. సీజ్ చేయడంతో పాటు ఎంబీఐ సునీల్ కుమార్ పై కేసు నమోదు చేశారు. అయితే అదే సమయంలో అక్కడ ఉన్న ఇతర ఆర్టీవో సిబ్బంది, ఆర్టీవో అధికారులకు సంబంధించిన ప్రైవేట్ సిబ్బందిపై ఏసీబీ అధికారులు ఏ చర్యలు తీసుకున్నారు అనే విషయం తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా ఆర్టీవో చెక్ పోస్ట్ పై ఏసీబీ అధికారులు దాడులు చేయడంతో ఉమ్మడి జిల్లాలోని ఆర్టీవో అధికారులు ఉలిక్కిపడ్డారు. ఇది ఇలా ఉండగా ఈ విషయంపై డిఎస్పి వెంకటాద్రి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో స్పందనలో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ అయినా 14400 కు బాధితులు ఫిర్యాదు చేశారని ఆయన వివరించారు. ఏ ప్రభుత్వ విభాగంలోనైనా లంచాలు అడిగినా తమ టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని డిఎస్పి వెంకటాద్రి ప్రకటించారు.



## అంతా రామమయం... జగమంతా రామయం..!

- జై శ్రీరామ్ నామస్మరణంతో మార్మోగిన ఆదోని పట్టణం
- అయోధ్యరామ, ఆంజనేయస్వామి కాషాయ జెండాలతో శోభాయాత్ర
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- శోభాయాత్రలో పాల్గొన్న పలువురు ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, సంఘాల నాయకులు



**ఆదోనిటౌన్, జనవరి22, ప్రభాతవార్త;** అయోధ్యలో బాలరాముని విగ్రహం ప్రాణప్రతిష్ట సందర్భంగా సోమవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శోభాయాత్ర జరిగింది. అయోధ్య రాముడు, ఆంజనేయస్వామి చిత్రాలతో కూడిన కాషాయి జెండాలతో పట్టణమంతా కనిపించింది. అంతే గాకుండా జై శ్రీరామ్ నామస్మరణతో పట్టణమంతా మార్మోగింది. స్థానిక టూటౌన్ పోలీస్స్టేషన్ పక్కన ఉన్న శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయం నుంచి శోభాయాత్ర ప్రారంభమయ్యింది. ప్రధాన రహదారుల గుండా కోట్ల, పాత బసాండ్ కూడలి, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మీదుగా విక్టోరియాపేటలో వెలిసిన శ్రీ రామ దేవాలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. శోభాయాత్రలో చిన్న నరులు, మహిళల కోలాటం, భక్తిభజనలతో జై శ్రీరామ్ అంటూ నృత్యాలు చేశారు. అలాగే యువత, చిన్న, పెద్ద, యువతులు తేడా లేకుండా డీజే పాటతో జై శ్రీరామ్ అంటూ చిందులు వేశారు. గొరవయ్యల నృత్యాలు అలరించాయి. సోమవారం ఉదయం 9;30 గంటలకు ప్రారంభమైన శోభాయాత్ర మధ్యాహ్నం 12 గంటలకు ముగిసింది. అనంతరం విశ్వహిందూ పరిషత్ వద్ద ఏర్పాటు చేసిన డిస్ప్లేలో అయోధ్యలో ప్రధాని నరేంద్రమోదీ ప్రాణప్రతిష్టలో పాల్గొన్న దృశ్యాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీ జిల్లా అధ్యక్షుడు బసవన్నగౌడ్, సభ్యులు హెగ్గటి ప్రతాప్, విట్టా రమేష్, మరియాని చెన్నబసప్ప, ఆంజనేయులు, వంశీ, శ్రీకాంత రెడ్డిరామాంజనేయులు, సోమశేఖర్, కునిగిరి నీలకంఠ, విజయ్కృష్ణ, శ్రీనివాస ఆచారి పాల్గొన్నారు.

**- ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు**

పట్టణ శివారులోని రణమండల కొండలో వెలిసిన శ్రీ రణమండల ఆంజనేయస్వామికి అయోధ్యలో శ్రీరాముని ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మంగరాయ కాలనీలో వెలిసిన శ్రీ మంగరాయ ఆంజనేయ స్వామికి వెండి ఆభరణాలతో అలంకరించారు.

**- శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు**

ఎమ్మెల్యే సాయిప్రసాద్రెడ్డి తనయుడు, యువనేత జయమనోజ్రెడ్డి శోభాయాత్రలో పాల్గొన్నారు. స్థానిక అభయాంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రలో పాల్గొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, జనసేన పార్టీ ఇన్చార్జి మల్లప్ప, శోభాయాత్రలో పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన పారదర్శరకమైన తుది ఓటర్ల జాబితా సిద్ధం : జిల్లా కలెక్టరు

**నంద్యాల, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధిః** జిల్లాలో స్వచ్ఛమైన, పారదర్శకమైన తుది ఓటర్ల జాబితాను రూపొందించామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని విడియోకాన్ఫరెన్స్ హాల్లో తుది ఓటర్ల జాబితాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి జాబితా ప్రతులను జాయింట్ కలెక్టరు టి రాహుల్కుమార్రెడ్డితో కలిసి అందజేశారు. సమావేశంలో డిఆర్వో పుల్లయ్య, కాంగ్రెస్పార్టీ తరుపున సయ్యద్ రియాజ్బాష, టిడిపి పార్టీ తరుపున రమణారెడ్డి, శివరామిరెడ్డిలు, వైసీపీ తరుపున అనిల్ అమృత్రాజ్, బిజెపి తరుపున ఉపేంద్రనాథ్రెడ్డి, సిపిఐ తరుపున నరసింహులు, బిఎస్పీ తరుపున శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున ప్రదీఫ్ తదిరులు పాల్గొన్నారు. ఈసందరభంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా స్వీకరించిన ధరఖాస్తులు రాజకీయ పార్టీలు సూచించిన ఫిర్యాదులు, పత్రికల్లో వచ్చిన వ్యతిరేక వార్తలను పరిగణలోకి తీసుకొని ఓటర్ల తుది జాబితాను రూపొందించామని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. జిల్లా మొత్తం జనాభాలో 13,72,091 మంది ఓటర్లలో 6,73,425 మంది పురుషులు, 6,98,404 మంది స్త్రీలు, 262 మంది ఇతరులు ఉన్నారన్నారు. మొత్తం 1706 పోలింగ్ స్టేషన్లలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. తొలగింపులను చేర్పులను క్షేత్రస్థాయికలో డాక్యుమెంటేషన్ స్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకున్నామన్నారు. 18-19 సంవత్సరాల మధ్య యువ ఓటర్లు 30,165 ఉన్నారన్నారు. 16,723 ఫోటో సిమిలర్ ఎంట్రీస్, 2,728 డెమో గ్రఫీ సిమిలర్, ఎంట్రీస్ కూడ సరిచేశామని కలెక్టరు వివరించారు. జంక్ క్యారెక్టర్స్, 10 ఓటర్ల కన్నా ఎక్కువగా ఉన్నా కుటుంబాలను కూడ క్షేత్రస్థాయిలో ఇంటింటి పరిశీలన చేయించి ఓటరు జాబితాలో సరిచేశామని కలెక్టరు తెలిపారు. కొత్తగా మార్పులు జరిగిన ఓటర్లకు సంబంధించి ఎపిక్కార్డులను కూడ సిద్ధం చేస్తున్నట్లు కలెక్టరు వివరించారు.



## వైభవంగా హరి హర క్షేత్ర ఉత్తర ద్వార ప్రారంభ వేడుకలు

- హంపి పీఠాధిపతి రాకతో పునీతమైన ఆలయం
- వేడుకలను తిలకించేందుకు పోటెత్తిన భక్తులు



**కోడుమూరు, జనవరి 22, ప్రభాతవార్త ః** దైవ క్షేత్రాలల్లో రాబోయే రోజుల్లో కోడుమూరు పట్టణంలో పున:నిర్మాణాల్లో ఉన్న హరి హర క్షేత్రమైన శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయం కూడా చరిత్ర చాటే విధంగా రూపు రేకలు దిద్దుకుంటోంది. ఈ ఆలయం నిర్మాణాల్లో భాగంగా సోమవారం ఇక్కడ జరిగిన నందీశ్వర ద్వారం (ఉత్తర ద్వారం) వేడుకలు ఎంతో వైభవంగా సాగాయి. ఈ వేడుకలకు ప్రారంభానికి వచ్చిన హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి సా మిజీ రాకతో ఇక్కడి ఆలయం పునీతమైంది. ఆ స్వామి సారథ్యంలో సాగిన ఉత్తర ద్వారా ప్రారంభాన్ని వేద మంత్రోశ్చారణల మధ్య కార్యక్రమం సాగింది. హరి హర క్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధి వరకు పట్టణ పురవీధుల గుండా మహా పాదయాత్రను సాగించారు. స్వామితో పాటు ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి ఆలయ కమిటి సభ్యులు, రాజకీయ పురప్రముఖులు, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఆయా ఆలయాల కమిటి సభ్యులు, ఆయా ప్రాంతాల నుంచి భారీగా వచ్చిన భక్త జన సందోహం మధ్య పాదయాత్రను నిర్వహించారు. అనంతరం ఇక్కడకువచ్చిన భక్తుల నుద్ధేశించి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామిజీ మాట్లాడారు. మనిషిని మనిషిగా గౌరవించే సాంప్రదాయం ముందుకు నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్రెడ్డి, సోదరులు కోట్ల హరిచక్రపాణిరెడ్డి, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్రెడ్డి, కోట్ల కౌశిక్రెడ్డి, సూర్య ఇన్ఫా ప్రాజెక్టు డైరెక్టర్లు భారతిరెడ్డి, ప్రతీప్రెడ్డి, విద్యాసంస్థల చైర్మన్ సుబ్బారెడ్డి, కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్రెడ్డి, నాగార్జున స్కూల్ డైరెక్టర్ ఎద్దుల సూర్యారెడ్డి, ఎద్దుల సత్యారెడ్డి, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అలివి వేట

**కొత్తపల్లి, జనవరి22, ప్రభాతవార్త :** కొత్తపల్లి మండలంలో కృష్ణానది పరివాహక ప్రాంతంలో అక్రమవేట కొనసాగుతుంది. సంగమేశ్వరం, సిద్దేశ్వరం సమీపంలో కృష్ణానది జలాలు తగ్గడంతో నిషేధిత అలివి వలలతో వేటాడి టన్నుల కొద్ది చేపలు పట్టవచ్చని అక్రమార్కులు భావిస్తున్నారు. అలివి వలలు యదజేచ్ఛగా వినియోగిస్తూ పెద్దవాటితో పాటు చిన్న చేపపిల్లలను కూడ ఊడ్చేస్తున్నారు. చిన్న చేపపిల్లలను వేటాడడంతో స్థానిక జాలర్లు తమ జీవనభృతి దెబ్బతింటుందని ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి అక్రమ వేటపై చర్యలు తీసుకోవాలని స్థానికజాలర్లు కోరుతున్నారు.



## ఎన్నికలపై "చల్లా" ప్రభావం..!

- గత పది సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని శాసిస్తున్న చల్లా కుటుంబం
- చల్లా కుటుంబంలో కీలక వ్యక్తులు మరణించినా అదేజోరు

**బనగానపల్లె నియోజకవర్గాన్ని గత పది సంవత్సరాలుగా చల్లా కటుంబం శాసిస్తు వస్తోంది. 2014 ఎన్నికల్లో దివంగత నేత చల్లా రామకృష్ణారెడ్డి టిడిపి ఎమ్మెల్యే బిసి జనార్ధన్రెడ్డికి మద్దతు ఇచ్చారు. ఆయన మద్దతుతో బిసి జనార్ధన్ రెడ్డి ఎమ్మెల్యేగా అధికారం చేపట్టారు. అనంతరం 2019 ఎన్నికల్లో చల్లా రామకృష్ణారెడ్డి వైసీపీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి తన మద్దతును ప్రకటించగా వైసీపీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందారు. కానీ కరోనా కారణంగా చల్లా రామకృష్ణారెడ్డి స్వర్గీయులయ్యారు. అనంతరం చల్లా భగీరథరెడ్డికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ఆశీర్వదించారు. కానీ చల్లా భగీరథరెడ్డి కూడ అనారోగ్య సమస్యలతో స్వర్గీయులయ్యారు. ఇప్పుడు 2024 సంవత్సరంలో జరగబోయే ఎన్నికల్లో చల్లా కుటుంబ ప్రభావం ఉంటుందా? అనే ప్రశ్న అటు ప్రజల్లో, ఇటు నాయకుల్లో కూడ ఏర్పడింది.**



2లో

**అవుకు, జనవరి 22, ప్రభాతవార్తః** చల్లా కుటుంబ వారసునిగా చల్లా విఘ్నేశ్వర్రెడ్డి బాధ్యతలు చేపట్టి ఇటు ప్రజల్లో, అటు నాయకులతో మమేకమై కుటుంబ సభ్యులతో కలిసి పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. అదేవిధంగా చల్లా వర్గాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. అవుకు మండలంలోని ఉప్పలపాడు, జునూతల, కొండమనాయునిపల్లి, ఇతర తాండాల గ్రామాల్లో చల్లా కుటుంబ అభిమానులు అధికంగా ఉన్నారు. కొండమీది గ్రామాలను

# రామాలయంలో పూజలు చేసిన భక్తులు

**ఉయ్యాలవాడ, జనవరి22, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా గ్రామాల్లోని శ్రీరాముడి భక్తులు రామాలయం వద్ద పూజలు చేసుకుంటూ సీతారామలక్ష్మణుడులను స్మరించుకోవడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న బాలశ్రీరాముల ఆయలం పూర్తయి సోమవారం విగ్రహ ప్రతిష్ఠ చేసుకుంటున్నందుకు ప్రజలందరు సంతోషంగా ఉన్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి శ్రీరాముని భక్తులు ఉపవాస దీక్షలు చేస్తూ శ్రీరాముడికి పూజలు నిర్వహించారు. అయోధ్యలో బాలరాముడి మందిరం ఉండడం భారతదేశంలోని ప్రజలందరు ఎంతో



పుణ్యం చేసుకున్నారని కులమతాలు బేధాలు లేకుండా విగ్రహ ప్రతిష్ఠకు అందరు సమానంగా వచ్చి భక్తిశ్రద్దలతో ఈ పండుగను జరుపుకోవడం జరిగింది. దేశచరిత్రలో ఈ రోజు గొప్ప రోజుగా గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని రామభక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భజన ట్రస్ట్ వారు వగ్ర గోపాల్‌రెడ్డి, ఇంటి లక్ష్మినరనయ్య, వడ్డె వూనం గోపాల్‌రెడ్డి, హరివరం పల్లె మహేశ్వరరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## శనగల పంట కోత ప్రయోగం

**ఉయ్యాలవాడ, జనవరి22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సుద్దమల్ల గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ గురుప్రసాద్‌కు సంబంధించినటు వంటి శనగ పొలంలో పంటకోత ప్రయోగాన్ని చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి టి.రాంమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కువగా రైతన్నలు శనగ పంటను సాగుచేయడం జరిగిందన్నారు. ఐదు ఇంటు ఐదు మీటర్లల్లో 2.325కేజిలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఉయ్యాలవాడ మండల కేంద్రంలో ఉన్నటువంటి రైతుభరోసా కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగింది. రబీలో వేసిన పంటనమోదుకు ఈ కేవైసీని పరిశీలించారు. రబీ సాగు వివరాలను సాధారణ విస్తీర్ణం 447361.46 ఎకరాలు, సాగుచేసిన విస్తీర్ణం 2,91,567.97 మొత్తం పంట నమోదు 97శాతం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ మండల వ్యవసాయాధికారి ఏ.రాజేంద్ర కుమార్, ఏఈవో, వీఏఏలు, తలారి, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి23, ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా)సోమవారంనాడు కూచిపూడి నృత్య అకాడమీ, హైదరబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వినాయకకౌత్వం, శివాష్టకం,, బో...శంబో, నమ:శివాయతే, జతిస్వరం, తదితర అష్టకాలకు గీతాలకు షణ్ముఖి, సాహితి, ప్రవల్లిక, దివ్య, తదితరులు నృత్యప్రదర్శన చేయడం జరిగింది. కాగా శ్రీసా ్వమిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ప్రతిరోజు హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజిని లాంటి ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## భవిష్యత్ మనదే.. ప్రజల్లోకి వెళ్లండి : టిడిపి పార్టీ పరిశీలకుడు మురళి

**నందికొట్కూరుటౌన్, జనవరి 22, ప్రభాతవార్త :** భవిష్యత్ మనదే, తెదేపాకు అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ప్రజల ముందుకు వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి వివరించాలని తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు దేవల్ల మురళి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో క్లస్టర్ స్థాయిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనతో ప్రజలు విసుగు చెందారన్నారు. ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు నియోజకవర్గంలో నిర్వహించే జయహో బిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసూర్య, నాయకులు రఘురామిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, షకిల్ అహ్మద్, మహేశ్వరరెడ్డి, ముర్తుజావలి, మద్దిలేటి, జమీల్, రసూల్, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధులకు హాజరుకాని అంగన్‌వాడీ కార్యకర్తలు సహాయ కార్యకర్తలు

**చాగలమర్రి, జనవరి22, ప్రభాతవార్త:** చాగలమర్రి మండలం అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయ కార్యకర్తలు అలవెన్స్‌లతో కూడిన జీతాలు పెంచాలని గత 40 రోజులుగా ధర్నాలు చేపట్టిన కార్యకర్తలు, సహాయ కార్యకర్తలు ప్రభుత్వం తమ డిమాండ్లను ఒప్పుకోకపోగా ఎస్మాను ప్రకటించింది. దీంతో వారు ఏమాత్రం జంకకుండా ధర్నాలు, ర్యాలీలు తీవ్రతరం చేయడం జరిగింది. ప్రభుత్వం కూడా వెనక్కుతగ్గకుండా విధులకు హాజరుకాని కార్యకర్తలు, సహాయ కార్యకర్తలను తొలగించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడంతో ధర్నాలు చేపడుతున్న కార్యకర్తలు, సహాయ కార్యకర్తలు వెనక్కు తగ్గి మండలంలోని 40 మంది కార్యకర్తలు, సహాయ కార్యకర్తలు విధులకు హాజరవ్వడం జరిగింది. కాగా మండలంలోని 12 మంది కార్యకర్తలు, సహాయ కార్యకర్తలు విధులకు హాజరుకాకపోవడంతో వారి నివేదికలను సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందని ఆళ్లగడ్డ డివిజన్ ప్రాజెక్టు అధికారిణి తెలిపారు. హాజరుకాని కార్యకర్తలు, సహాయ కార్యకర్తలు సోమవారం 10గంటల్లోపు తమ నివేదికల రిపోర్ట్‌ను జతపరచాలి ్వ ఉండగా సాయంత్రం వరకు వారు ఏమాత్రం విధులకు హాజరవుతామని తెలపకపోవడంతో వారి వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు పంపించామని తెలిపారు. ఇదిలా ఉండగా సంబంధిత అంగన్‌వాడీ నాయకులు ఫోన్ల ద్వారా విధులకు హాజరవుతామని సమాచారం ఇవ్వడంతో వారిని విధుల్లో చేర్చుకున్నట్లు ఉన్నతాధికారులకు నాయకుల జాబితాను పంపించడం జరిగిందన్నారు. విధులకు హాజరుకాని కార్యకర్తలు, సహాయ కార్యకర్తలు ఆళ్లగడ్డ డివిజన్ ప్రాజెక్టు కార్యాలయ నిర్ణీత సమయంలోపు వెళ్లి రిపోర్ట్ చేసుకునా ్న కూడా వారిని విధుల్లో చేర్చుకోకపోగా విధులకు హాజరుకాని కార్యకర్తలు, సహాయ కార్యకర్తల పేర్లను చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదికలను పంపడం కొసమెరుపు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర పై అవగాహన

**చాగలమర్రి, జనవరి22, ప్రభాతవార్త:** మండలంలోని నాగళ్లపాడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ఆయా శాఖల అధికారుల సమక్షంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామాల్లో మొబైల్ వాహనం ద్వారా ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రమాదబీమా, సుకన్యసమృద్ధి, బాలికల బంగారు భవితవ్యం, వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగం గురించి వివరించారు. ఈనెల 26వ తేది వరకు ఆయా గ్రామాల్లో సంకల్పయాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దస్తగిరిరెడ్డి, వైసీపీ నాయకుడు బ్రహ్మానందరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఏసుదాసు, తపాలా ఉద్యోగి పినాకినిరెడ్డి, ఎంపిహెచ్‌వో భాగ్యనాయక్, ఎంపీఈవో శ్రావణి, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గడివేములలో సీతారాముల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

**గడివేముల, జనవరి22, ప్రభాతవార్త;** అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండలకేంద్రమైన గడివేములలో సోమవారంనాడు హిందూ సోదరుల ఆధ్వర్యంలో శ్రీరాముడు సీతమ్మ లక్ష్మణస్వామి, ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో అత్యంత వైభవంగా పూలమాలలతో అలంకరించి గ్రామంలోని పురవీధులగుండా ఊరేగిస్తూ కీర్తనలు, భజనలు చేస్తూ భక్తిభావంతో రామ నామ జపం చేస్తూ పండగ వాతావరణంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయ మండపం వద్ద శ్రీ సీతాసమేత రామయ్య, లక్ష్మణ, హనుమాన్ ఉత్సవ విగ్రహాలను ఉంచి భజన నిర్వహించారు. పిల్లలు, పెద్దలు, యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం గ్రామ ప్రధాన అర్చకులు కొండూరు ఆదినారాయణశర్మ మహామంగళహారతి ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దర్శనార్థం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వరి పాఠశాల హెచ్‌ఎం రామేశ్వరరావు, ఏట రాఘవేంద్ర, కృష్ణకాంత్, రవి, ఆర్యవైశ్య సోదరులు, హిందూ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్ననరు.

## ప్యాపిలిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

**ప్యాపిలి జనవరి22(ప్రభాతవార్త):** అయోధ్యలో బాలరాముడు విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని సోమవారం ప్యాపిలి పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు శతాబ్ధాలుగా ఎదురు చూచిన కల నేడు నిజమయిందని, అయోధ్యలో శ్రీరాముల ఆలయంలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజా మురళిక్రిష్ణ, రమేష్, నాగరాజు, ఇసుకల మురళి, కందుల సురేష్, శేషఫణి, సతీష్, సునీల్, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రవ్వలకొండ పై ఘనంగా నాగుల ప్రతిష్ఠ

**బనగానపల్లెరూరల్, జనవరి22, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలో గల రవ్వలకొండ పై వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మిసమేత పావననరసింహస్వామి ఆలయం నందు సోమవారం నాగుల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకులు, ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేకువజామున 4గంటల నుండి శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలతోపాటు తులసీదళాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నాగుల విగ్రహాలను ప్రతిష్ఠించడం జరిగిందని ఆయన తెలిపారు. అదే విధంగా ఆలయ అభివృద్ధి కొరకు ఉమ్మడి కర్నూలు జిల్లాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారి పై భక్తితో విరివిగా విరాళాలు సమర్పించి ఆలయ అభివృద్ధికి తోడ్పడడం గర్వించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. అక్కడికి వచ్చిన భక్తులకు బాలిశెట్టి పావన నరసింహమూర్తి అన్నదాన వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, దేవి, సూరి, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను నిరసిస్తూ రాస్తారోకో....

**ఆదోనిలీగల్, జనవరి22, ప్రభాతవార్త;** అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను నిరసిస్తూ సోమవారం సీఐటీయూ , ఏఐటీయూసీ నాయకులు అంగన్‌వాడీ రాష్ట్ర నాయకులు దీక్షలో కూర్చొన్న వారిని అక్రమ అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ప్రాజెక్టు పరిధిలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్‌వాడీ రిలే దీక్షల్లో పద్మ, సరోజ, జానకి తదితరులు కూర్చొన్నారు. సీఎం క్యారపు ఆఫీసు ముట్టడిని జయప్రదం గాకుండా పోలీసులు నోటీసులు ఇచ్చి అడ్డుకోవడం దారుఉమన్నారు. అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వీరన్న, సీఐటీయూ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, పీఎస్ గోపాల్, మండల అధ్యక్షులు రామాంజనేయులు, వీరారెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ధోరణి బాగా లేదని వారు వాపోయారు. అంగన్‌వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు సోమక్క, రిజ్వానా, సరోజ, గీత, రేణుక, సుజాత, మీనాకుమారి, ఉమా, ఆంతోనమ్మ, శారద, ఈరమ్మ, వర్కర్లు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో మార్మోగిన శ్రీరామనామజపం

**వెల్దుర్తి, జనవరి22, ప్రభాతవార్త :** అయోధ్య రామాలయం నందు శ్రీరాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా వెల్దుర్తి పట్టణంలోని శ్రీ రాముల దేవాలయం నందు రామభక్తులచే అత్యంత వైభవంగా పూజాకార్యక్ర మాలు వేదపండితులచే గ్రామపెద్దల ఆధ్వర్యంలో నిర్వ హించారు. స్వామి వారికి అభిషేకం, పుష్పార్చనల, ధూప దీప నైవేద్యం, హారతి కార్యక్రమం చేశారు. ఉత్సవ మూర్తు లను పుష్పక విమానంలో కూర్చోబెట్టి గ్రామోత్సవం చేశారు. గ్రామపెద్దలు, ఆధ్యాత్మికవేత్తలు, భక్తులు, ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యం, విద్యార్థులు పలికిన శ్రీ రామనామజపం నినాదాలతో పట్టణ పురవీధుల్లో మార్మోగింది. అనంతరం సాయంకాలం మహిళభక్తులు జ్యోతులతో(అఖండ దీపం) కార్యక్రమం జరిపించారు. చిన్నారి విద్యార్థులు సీతారామలక్ష్మణ, శత్రుఘ్నులు, ఆంజనేయస్వామి వేషధారణతో శోభాయాత్ర ముందు ఊరేగింపులో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు బొమ్మన దశరథరామిరెడ్డి, టి.సాయిప్రసాద్, బొమ్మనరవిరెడ్డి, యల్.ఇ. జ్ఞానేశ్వర్‌గౌడ్, ఆధ్యాత్మికవేత్తలు చెరుకులపాడు రామాంజనేయులు, యల్.ఇ.రమేష్‌గౌడ్, వెంకటనాయుడు, రాము ఆచారి, ఒంగోలుసాయి, పామయ్యయాదవ్, రమణాచలం, చిరంజీవి, శాంతి, నాగనాథంగౌడ్, రమణ ఆచారి , యల్లయ్యఆచారి, చక్రపాణిరెడ్డి, వెంకటేష్, భాస్కర్, కిట్టు, రాఘవేంద్రగౌడ్, ప్రైవేట్ పాఠశాలల యాజమానులు రంగమణి మేడం, జలప్రతాప్, కాత్యాయిని, శిల్ప, హరినాథ్, ఉపాధ్యాయులు, మహిళభక్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అంతా రామమయం...!

**(మొదటి పేజీ తరువాయి ) :** అతీతంగా పెద్ద సంఖ్యలో యువత నగరూరు వెంట ర్యాలీలో పాల్గొన్నారు. బళ్లారి చౌరస్తాలో ఉన్న ఆంజనేయ విగ్రహం నుంచి ప్రారంభమైన ర్యాలీ గీతా మందిర వరకు సాగింది. ఎక్కడికక్కడ జై శ్రీ రామ్ అనే నినాదాలతో బైక్ ర్యాలీకి జనం ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ 500 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ ఫలితంగా అయోధ్యలో శ్రీరామాలయం నిర్మించుకోగలిగామన్నారు. దీంతో సమాజంలో శాంతి, సామరస్యత, సంక్షేమం, అభివృద్ధి, ఐక్యత పెంపొందిందుతుందని ఆయన అన్నారు. అయోధ్య రామాలయ నిర్మాణం కోసం హిందూ సమాజం చేసిన పోరాటం, సంక్షోభాలు ముగిసిపోయాయని ఆయన అన్నారు. ఇకపై అలాంటి సమస్యలు రాకుండా అందరం కలిసి ఐక్యమత్యంతో ఉండాలని రాఘవేంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, బాలకృష్ణ, మంజు, గుండా అమర్నాథ్, గిరి, పెసల సుబ్రహ్మణ్యం, ఇల్లూరు రవి, రామంజి, రాజశేఖర్, సతీష్, రంగా, రమేష్, లగిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

## నీలమేఘశ్యాముడి ప్రాణ ప్రతిష్టం..

**(మొదటి పేజీ తరువాయి ) : జిల్లాలో శోభయాత్రలు:**

విగ్రహ ప్రతిష్టాపనను పురస్కరించుకుని భక్తులు తమ ఇళ్లపై ఆంజనేయ స్వామి, సీతారామచంద్రస్వామి ఉన్న జెండాలను ఎగురవేసారు.. మరి కొందరు తమ వాహనాలకు సైతం జెండాలు అమర్చుకున్నారు.. అలాగే వ్యాపార స్థలల్లో ప్రధాన ద్వారాలకు రాముడి చిత్రంతో ఉన్న స్టిక్కర్లను అంటించి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు.. ముఖ్యంగా ప్రతిష్ట జరిగే సమయంలో గ్రామాల్లో, వాడల్లో నగరాల్లో శోభయాత్రలు, భజనలతో ప్రదర్శనలు నిర్వహించారు..భక్తులు రామానామంతో చేసిన నినాదాలు మారుమ్రోగాయి..

మంత్రాలయం శ్రీరాఘవేంద్ర స్వామి సన్నిధిలో జరిగిన రాములోరి శోభయాత్రలో మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి స్వామివారి పల్లకిని మోసి తన భక్తిని చాటుకున్నారు.. అలాగే కర్నూలు నగరంలో రాంబోట్ల దేవాలయంలో ఎంఎల్ఎ హాఫీజ్‌ఖాన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై పూజల్లో పాల్గొని రామభక్తిని చాటుకున్నారు.. ఇలా జిల్లాలో అంత రామమయంగా మారిందని చెప్పవచ్చు..

## ఎన్నికలపై "చల్లా" ప్రభావం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చల్లా కుటుంబం కాపాడుకుంటూ వసో ్తంది. అలాగే అవుకు మండలంలోని చెర్లోపల్లి, ఓబులాపురం, మెట్టుపల్లి, కాశీపురం, సుంకేసుల గ్రామాల్లో చల్లా వర్గం బలంగానే ఉంది. అలాగే నియోజకవర్గంలోని కొలిమిగుండ్ల, సంజామల, కోవెలకుంట్ల, బనగానపల్లె మండలాల్లో చల్లా వర్గాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. అలాగే చల్లా కుటుంబంలో రాజకీయంగా అపార అనుభవం కలిగిన వ్యక్తులు ఉన్నారు. అందులో అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్‌రెడ్డి, అవుకు ఉప సర్పంచ్ చల్లా రఘునాథ్‌రెడ్డి, కెడిసిసి చైర్‌పర్సన్ చల్లా విజయభాస్కర్‌రెడ్డి, కొండమీది గ్రామాలను కాపాడుకుంటున్న చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి, చల్లా అమర్నాథ్‌రెడ్డి, అవుకు మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి మరియు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు గత మూడు దశాబ్దాలుగా చల్లా కుటుంబానికి అండగా ఉంటూ నడిపిస్తున్నారు. వీరందరిని చల్లా పెద్ద కుమారుడు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి కలుపకొని ఒకతాటిపై నడిపిస్తున్నారు. చల్లా కుటుంబంలోని కీలక వ్యక్తులతో చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటూ చల్లా వర్గాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. బనగానపల్లె నియోజకవర్గాన్ని చల్లా కుటుంబం మరోసారి శాసిస్తుందని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. చల్లా కుటుంబంలో కీలక వ్యక్తులు మరణించినా అదేజోరు కొనసాగుతుందని ప్రజలు అనుకుంటున్నారు. రాబోయే ఎన్నికల్లో చల్లా కుటుంబం కీలకపాత్ర పోషిస్తుందని విశ్వసనీయుల సమాచారం.

## బాపనంతాపురం గ్రామంలో అంగరంగ వైభవంగా సీతారాముల ఊరేగింపు



**ఆత్మకూరు జనవరి 22 ప్రభాతవార్త :** అయోధ్య రామజన్మభూమి లో సీతారాముల విగ్రహ ప్రతిష్ట వేడుకలు అంగరంగ వైభవంగా గ్రామీణ ప్రాంతాలలో పండగలాగా జరుపుకుంటున్నారు సోమవారం దేశవ్యాప్తంగా జరిగిన శ్రీరామ బాల విగ్రహ ప్రతిష్టకు భక్తుల్లో ఎంతో ఆధ్యాత్మికత వచ్చిందని చెప్పవచ్చు ఆత్మకూరు మండల పరిధిలోని బాపనంతపురం గ్రామంలో భజన బృందం మరియు మోత్కూర్ బ్యాండ్ బాజాలతో సీతారాముల ఊరేగింపును ప్రారంభించారు ముందుగా భక్తాదులు సీతారాములకు ప్రత్యేక పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు ఈ వేడుకల్లో గ్రామ కమిటీ పెద్దలు డీలర్ ప్రసాద్ రావు, గంగాధర్, అక్కిరాజు, పుల్లయ్య, వెంకయ్య, జానకిరామ్, శివయ్య, నాగార్జున, వెంకట్రావు, శ్రీను, గోపిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీరాముని భక్త బృందం, మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని మోదీ చొరవతోనే సామరస్యంగా ఆలయ పరిష్కారం

**: శోభాయాత్రను ప్రారంభించిన బిజెపి మైనార్టీ మహిళా మోర్చా జాతీయ సభ్యురాలు మోమిన్ షబాన**

**ఆత్మకూరు జనవరి 22 ప్రభాతవార్త :** శ్రీరామ జన్మభూమి అయోధ్యలో బాల రాముడి



విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఆత్మకూరు పట్టణంలో నిర్వహించిన శ్రీ సీతారాముల శోభాయాత్రను ప్రారంభించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు బిజెపి మైనార్టీ మహిళా మోర్చా జాతీయ సభ్యురాలు మోమిన్ షబాన పేర్కొన్నారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ప్రారంభమైన శ్రీసీతారాముల శోభాయాత్రను ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 500 ఏళ్ల నాటి అయోధ్య ఆలయ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించి నేడు మందిరం కార్యరూపం దాల్చడం ప్రధానమంత్రి



నరేంద్ర మోడీ వల్లే సాధ్యమైందని అన్నారు. దేశమే గర్వించేలా అయోధ్య రామ మందిరం నిర్మాణాన్ని ప్రధాని మోదీ హయాంలో పూర్తి కావడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. యావత్ దేశవ్యాప్తంగా రామనామ స్వరం వింటుంటే దేశ ప్రజల్లో శ్రీరాముడిపై ఉన్న భక్తి తో ఆధ్యాత్మిక ఆశీర్వాదంతో ముందుకు వెళ్లొచ్చని కొనియాడారు

## రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ డైరెక్టర్‌గా సురేంద్రనాథ్‌రెడ్డి ప్రమాణస్వీకారం

**బేతంచెర్ల, జనవరి22, ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సి.సురేంద్రనాథ్‌రెడ్డి (బాబుల్‌రెడ్డి) రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ డైరెక్టర్‌గా సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. విజయవాడలోని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ కార్యాలయంలో ఎం.డి.ఓంకార్‌రెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్‌గా కరీముల్లా, డైరెక్టర్‌గా సురే ంద్రనాథ్‌రెడ్డి(బాబుల్‌రెడ్డి) ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా పార్టీకి సి.సురేంద్రనాథ్‌రెడ్డి (బాబుల్‌రెడ్డి)సేవలు అందిస్తున్నారని ఆయనను డైరెక్టర్‌గా ఎంపిక చేయడం హర్షణీయమని వైసీపీ శ్రేణులు తెలిపాయి. ఎంతో మందికి సహాయ సహకారాలు అందించే బాబుల్‌రెడ్డి ద్వారా మరింత మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

## రామ నామంతో మారుమోగిన పట్టణం

**బేతంచెర్ల, జనవరి22, ప్రభాతవార్త:** భారతీయుల ఐదు వందల సంవత్సరాల కళ సాకారంలో భాగంగా అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకుని సోమవారం మండలంలోని గ్రామాలు, పట్టణం రామ నామస్మరణతో మారుమోగింది. అయోధ్యలో రామాలయ నిర్మాణానికి చేసిన పోరాటాల్లో భాగంగా ఎల్.కె.అద్వాణి 1990లో నిర్వహించిన రథయాత్రతో అయోధ్యకు కరసేవకులకు కదలిరావాలనే పిలుపులో భాగంగా బేతంచెర్ల మండలం నుండి నాడు 11 మంది రామభక్తులు కరసేవకులుగా అయోధ్య వెళ్లడం జరిగింది. వారితో కలిసి రామభక్తులందరూ హెచ్ కొట్టాల గ్రామంలోని బేతంచెర్ల పట్టణంలోని భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహిస్తూ జై శ్రీరామ్ అనే నినాదంతో ముందుకు సాగడం జరిగింది. పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం దగ్గర నుండి పాతబస్టాండ్, కొత్తబస్టాండ్, హనుమాన్‌నగర్, సంజీవనగర్, బోయపేట, తాసీల్‌పేటల మీదగా వందలాది మంది రామభక్తుల జై శ్రీరామ్ నినాదంతో శోభాయాత్ర కొనసాగింది. ఇందులో భాగంగా హెచ్ కొట్టాలకు చెందిన 1990 అయోధ్య కరసేవలో పాల్గొన్న 7 మందిని, పట్టణానికి చెందిన మరో 4 మందిని రామభక్తులు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కరసేవకులు పుల్లయ్య, వెంకటకృష్ణారెడ్డిలు వారి అనుభవాలను రామభక్తుల ముందు వెల్లడించడం జరిగింది. నాడు హైందవ సమాజానికి ప్రపంచ ఖ్యాతిని సాధించడంలో స్వామి వివేకానంద(నరేంద్రుడు) ఎంత ఘనత వహించాడో నేడు అయోధ్యలో ప్రధాని నరేంద్ర మోడీ రామాలయ ప్రారంభంతో అంతే ఘనత వహించారని వారన్నారు. ముందుగా మండలంలోని ప్రజలు రామాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భజనలు చేయడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో రామభక్తులు, పట్టణ ప్రముఖులు, కరసేవకులు, మన ఊరు మన గుడి ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా బాలరాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకలు

**బనగానపల్లె, జనవరి22, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని బివి సుబ్బారెడ్డి ఫంక్షన్‌హాల్ నందు గల బీజేపీ కార్యాలయం నందు బనగానపల్లె బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణానికి చెందిన వడ్డె రాజు, అవుకు మండలం మిట్టపల్లె గ్రామానికి చెందిన శ్రీను, బాలకృష్ణ, జోలాపురం చింతమాను శ్రీనులు సోమవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆశయాలు మెచ్చి పార్టీలో చేరినటు ్ల వారు తెలిపారు. ఈ సందర్భంగా బివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రా ష్ట్రంలో బీజేపీకి ఒకసారి అవకాశం ఇస్తే నీతివంతమైన పాలన అందిస్తామని తెలిపారు. కేంద్రంలో బీజేపీ మూడవ సారి అధికారంలోకి రాబోతుందని పేర్కొన్నారు. రా ష్ట్రాన్ని పాలించిన రెండు ప్రాంతాయ పార్టీలు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారాయని భారతదేశాన్ని పాలించేది, నీతివంతమైన పాలన అందించేది బీజేపేనని తెలిపారు. 2024 ఎన్నికల్లో కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి రావడం జరుగుతుందని ఆశాభావం వ ్యక్తం చేశారు. హిందువులు సనాతన సాంప్రదాయాలు పాటించాలని ఏపీ ప్రజలు బీజేపీని ఆదరించాలని కోరారు. అలాగే పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన భజన కార్యక్రమంలో బివి సుబ్బారెడ్డి పాల్గొనడం జరిగింది. మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో బిల్లేశ్వరస్వామి, నాగస్కంద ఆలయం కొరకు బివి సుబ్బారెడ్డి 20 సెంట్ల స్థలం ఉచితంగా ఇవ్వడం జరిగింది. నేడు రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఉదయం మరియు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అల్పాహారం, భోజనాలు ఏర్పాటు చేశారు. అలాగే బనగానపల్లె పట్టణంలోని బుడగ జంగాల కాలనీ అయోధ్య బాలరాముడి ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ యాదవ్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు జాహీద్ ఉసేన్ తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి భూమిపూజ

**బేతంచెర్ల, జనవరి22, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో మంజూరైన నాయిబ్రాహ్మణ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి బుగ్గానిపల్లె రహదారిలోని అయ్యప్పస్వామి గుడి ఎదురుగా సోమవారం ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, కమిషనర్ రమేష్‌బాబు, వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డిలు నాయిబ్రాహ్మణ కమిటీ సభ్యులతో కలిసి భూమిపూజ చేయడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా మండలంలోని నాయిబ్రాహ్మణులు శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఇబ్బందులకు గురవుతున్నారన్న ఉద్దేశ్యంతో నూతన కమ్యూనిటీహాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని వారన్నారు. వారితోపాటు నాయిబ్రాహ్మణ కమిటీ ప్రెసిడెంట్ ముద్దవరం మద్దయ్య, నారాయణ, వెంకటయ్య, రమణ, పరమేష్, పవన్, రఘు, గంగాధర్, మద్దిలేటిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయాల్లో ప్రత్యేక పూజలు

**:-అన్నదానం, ర్యాలీలతో ఆకట్టుకున్న భక్తులు**

**పెద్దకడబూరు, జనవరి 22, ప్రభాతవార్త:** అయోధ్య రామమందిరం ప్రారంభోత ్సవం, విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మండలపరిధిలోని పెద్దకడబూరు, బాపు లదొడ్డి, చిన్నతుంబళం, బసలదొడ్డి , పీకలబెట్ట, హులిక నివి, ెహచ్.మురవణి, దొడ్డిమేకల తదితర గ్రామాల్లో భక్తులు రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. చాలా గ్రామాల్లో శ్రీరాముని చిత్రపటాన్ని వాహ నాలపై ఉంచి ర్యాలీ చేపట్టారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకెళ్ళారు. రామమందిరం ప్రారంభోత ్సవం సందర్భంగా ఆలయాల వద్ద భక్తుల కోలాహలం ఏర్పడింది. ఆయా గ్రామాల్లో భక్తులు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. రామాలయాలవద్ద వైసిపి, టిడిపి నాయకులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## మనభారతీయులకు దక్కిన గౌరవం -చల్లా విక్రాంత్‌రెడ్డి

**అవుకు, జనవరి 22, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో సోమవారం శ్రీరాముల గుడిలో బనగానపల్లె నియోజకవర్గ యువ నేత చల్లా విక్రాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులచేత తీర్థప్రసాదాలు పుచ్చుకున్నారు. ఈసందర్భంగా గ్రామంలోని భక్తులకు చల్లా విక్రాంత్‌రెడ్డి అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట, ఆలయ ప్రారంభం మన భారతీయులకు దక్కిన గౌరవమని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గంగాభవానిదేవి ముఖద్వారం పనుల పరిశీలన

**పెద్దకడబూరు, జనవరి 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నతుంబళం పంచాయతీ మజారా గ్రామమైన బాపురంలో వెలసిన శ్రీ గంగాభవానిదేవి సంబంధించిన ముఖద్వారం నిర్మాణ పనులు ఆదోని-రాయచూరు రహదారి చిన్నతుంబళం క్రాస్‌వద్ద అమ్మవారి ముఖద్వారాన్ని నిర్మిస్తున్నారు. దాదాపు రూ.30 లక్షలతో భక్తుల సహకారంతో ఇప్పటికే పనులు పూర్తయ్యాయి. సోమువారం ఆలయ పీఠాధిపతి బసలింగమ్మవ్వ ముఖద్వార పనులను పరిశీలించి ముఖద్వారానికి ఇరువైపులా ప్రహారీగోడ పనులను భూమిపూజ చేశారు. వర్షాకాలంలో రాయలచెరువు నుండి వచ్చే నీటితో ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఈ పనులు చేపట్టడం జరిగిందని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చిన్నవీరేష్, కడబూరి, భరత్, లక్ష్మణ్ణ తదితరులు పాల్గొన్నారు.



## అర్జీలు నాణ్యతతో పరిష్కరించండి



**కర్నూలు, జనవరి 22, ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా స్వీకరించిన అర్జీలకు తప్పనిసరిగా ఎండార్స్మెంట్ అందజేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు అర్జీదారుల కు ఇచ్చే ఎండార్స్మెంటును కార్యాలయల వద్దకు పిలిపించి ఎండార్స్మెంట్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని దీని వల్ల అర్జీదారులలో సంతృప్తి స్థాయి పెరిగే అవకాశం ఉంటుం దన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్క రించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రానున్న సాధారణ ఎన్నికల విధు లను నిర్వహించేందుకు సిబ్బంది వివరాలను ప్రతి డిపార్ట్మెంట్ హెచ్ఓడిలు నిర్ణీత ప్రొఫార్మల్లో డేటా ఎంట్రీ చేయాలని. జిల్లాలోని అన్ని డిపార్ట్మెంట్ల నుండి సిబ్బంది యొక్క పూర్తి సమాచారాన్ని తెప్పించాలని వారం రోజుల లోపల ప్రతి హెచ్ఓడి రెగ్యులర్ ఎంప్లాయిస్ డేటాను 100 శాతం నమోదు చేసేలా చూడాలని మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి (ఖజానా శాఖ డిడి) ని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో దాదాపుగా 26,000 మంది పనిచే స్తుండగా ప్రస్తుతానికి 18 వేల మంది ఎంప్లాయిస్ డేటా మాత్రమే ఎంట్రీ చేశారని మిగిలిన 8000 మంది వివరాలు తెప్పించాలని మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ కె.మధుసూదన్ రావు, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 10000వేల క్యాలెండర్లు అందించిన అబిరుచి మదు



**నంద్యాల, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిది :** అయోద ్యలో బాల రాముని ప్రాణప్రతిష్టను పురస్కరించుకుని నంద్యాల నియోజక వర ్గం బిజేపి బాద్యుడు అబిరుచి మదు 10000క్యాలెండరు భక్తులకు పంపినీ చేశారు. సోమవారము అయోద్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భముగా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. అందులో బాగంగా బిజెపి బాద్యుడు అబిరుచి మదు నంద్యాల పట్టణంలోని అన్ని దేవాలయాల్లో పూజల్లో పాల్గొన్నిఅక్కడ భక్తులకు జైశ్రీరాం అనే నినాదములో 10వేల క్యాలెండర్లను అందించారు. ఈసందర ్భముగా అయన మాట్లాడుతూ 500సంవత్సరాల తర్వాత శ్రీరామ నామస్మరణ చేపట్టారని మందిర నిర్మాణము నరేంద్ర మోడీ పోరాట ప్రతిమ చేత సాదించామని చెప్పారు. రామరాజ్యము ఒక్క బిజెపితో సాద ్యమని చెప్పారు.

## నూతన సెబ్ సిఐగా భార్గవ్ రెడ్డి



**ఎమ్మిగనూరు క్రైం ,జనవరి 22 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు నియోజక వర్గంలో అక్రమంగా మద్యం సరఫరా చేసినా, బెల్టుషాపులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎమ్మిగనూరు నూతన ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో భార్గవ్ రెడ్డి హెచ్చరిక జారీ చేశారు. సోమవారం ఎమ్మిగనూరు నూతన సెబ్ సిఐగా భాద్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజక వర్గంలో ఎవరైనా అక్రమం మద్యం రవాణా చేసినా, బెల్టుషాపులు నిర్వహించి విక్రయాలు చేస్తే కఠిన చట్టాలు అమల్లోకి వచ్చేలా ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. నాన్ బెయిలబుల్ కేసులతో పాటు పదే పదే మద్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడితే ఎనిమిదేళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టాలను సవరించారని తెలిపారు. కావున గతంలో అక్రమ మద్యంలో పట్టుబడిన వ్యక్తులు మరలా అక్రమ మద్యం జోలికి వెళ్లకుండా తీరు మార్చుకోవాలని, లేనిపక్షంలో జిల్లా జాయింట్ డైరెక్టర్, స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులకు నివేదిక పంపి పదే పదే పట్టుబడిన వారిపై పిడి యాక్టు కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరిక జారీ చేశారు. ఆదేవిధంగా అక్రమ మద్యం, గంజాయి, నిషేదిత గుట్కాతో పాటు ఇతరమాదకద్రవ్యాలు అక్రమంగా రవాణా చేస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ మద్యం రవాణాపై ఎవరికైనా సమాచారం ఉంటే స్థానిక సెబ్ అధికారులకు తెలియచేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియచేశారు.

## కర్నూలు పార్లమెంట్ టిడిపి ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షునిగా బి భరత్‌కుమార్



**కర్నూలు న్యూసిటి, జనవరి 22, ప్రభాతవార్త:** కర్నూలు పార్లమెంటు టిడిపి ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షు నిగా బి భరత్‌కుమార్‌ను నియమి స్తు ఉత్తర్వులు జారీయ అయ్యా యి. ఈమేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షు డు కింజరాపు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీచేశారు. భరత కుమార్ కుటుంబం గతంలో వారి వార్డు నందు టిడిపి కౌన్సిలర్‌గా గెలిచారు. 2004లో కార్పోరేటర్‌గా స్వల్పఓట్ల తేడాతో ఓడిపోవడం జరిగింది. 2013లో ఇంజనీరింగ్ పూర్తిచేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తు తెలుగుదేశం పార్టీ తరుపున 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసి అభ్యర్థికి వారి వార్డులో మెజార్టీకోసం విశేషకృషిచేశారు. 2023లో ప్రొఫెషనల్ వింగ్ మెంబర్‌షిప్ తీసుకొని వింగ్‌లో క్రియాశీలంగా పనిచేస్తు 2023లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి గెలుపుకు కృషిచేశారు. కర్నూలు టిడిపి అధ్యక్షులు బిటి నాయుడు, అసెంబ్లీ ఇంచార్జ్ టీజీ భరత్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ఆశీస్సులతో ఇవాళ టిడిపి పార్లమెంటు వింగ్ అధ్యక్షునిగా ఎన్నికైనందుకు సంతోషంగా ఉందని తెలియజేస్తు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పెద్దలు నాపై నమ్మకంతో ఉంచిన పార్టీ బాధ్యతలు స్వీకరించి నావంతు కృషిచేసి పార్టీ మనుగడకు కృషిచేస్తానని తెలిపారు.

## మార్కెట్ యార్డులో సోమవారం పశు వైద్య శిబిరం



**నందికొట్కూరు, జనవరి 22, ప్రభాతవార్త:** స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ రాహత్‌జబ్బార్ ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు ప్రతి సోమవారం మార్కెట్‌యార్డులో పశువుల అమ్మకాలుచ కొనుగోలు చేయడంతో పశువులు అధిక సంఖ్యలో వస్తున్నాయని, కొన్ని సమయాలలో బర్రెలు ఈనడం, మరి కొన్ని పశువులు వచ్చిన వాహనాల నుండి దిగే సమయంలో తీవ్ర గాయాలకు గురి అవుతున్నాయని వాటిని దృష్టిలో పెట్టుకొని పశు సంవర్ధక శాఖ వారితో సంప్రదించి మార్కెట్ యార్డులో ప్రతి సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డా.వై.యస్.ఆర్, సంచార పశువు వైద్య ఆరోగ్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేయడమైందని కావున రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, పశు వైద్యులు యస్.యం.డి.ఇలియాజ్, యం.డి. ఇర్ఫాన్, మార్కెట్ యార్డు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామాలయ ప్రారంభోత్సవ వేడుకలు



**కర్నూలు విద్య, జనవరి 22, ప్రభాతావార్త:** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు సోమవారం అయోధ్య రామమందిర ప్రారంభ కార్యక్రమ సందర్భంగా కళాశాల యందు ఘనంగా రాములవారి పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.రవికుమార్‌రెడ్డి పాల్గొని ఆలయం యొక్క విశిష్టత, రాములవారి ప్రత్యేకతను తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు పూజలో ్ల పాల్గొని తమ దైవభక్తిని చాటుకునా ్నరు.

## వాడవాడల శ్రీరాముల వారి వేడుకలు

**నందికొట్కూరు, జనవరి 22, ప్రభాతవార్త:** అయోధ్యలో శ్రీబాలరాముడు ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న వేళ పట్టణంలో వాడవాడలా శ్రీరాములవారి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాముల వారి గుడిలో, ఆంజినేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేసి పట్టణ పురవీధుల గుండా రాముల వారి చిత్రపటంతో ఊరేగింపులో జై శ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. అలాగే హౌసింగ్ బోర్డు, విద్యానగర్, సాయిబాబ పేటలో అత్యంత భక్తిశ్రద్దలతో పూజలు చేసి భక్తులకు, అనాధ ఆశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బద్దుల శ్రీకాంత్, కాళ్ళూరి శివప్రసాద్, శంకర్‌రావు, ఆవుల శివశంకర్, ఆర్ట్ శ్రీను, జవ్వాజి సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్ అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ యువకుల ఆందోళన



**చిలకలడోణ(మంత్రాలయం), జనవరి 22, ప్రభాతవార్త:** మా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ మండల పరిధిలోని చిలకలడోణ గ్రామ యువకులు సోమ వారం ఆందోళన చేపట్టారు. గత నెలరోజులుగా గ్రామంలో తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదంటూ గ్రామానికి చెందినపెద్దయ్య, హనుమంతు, వీరేష్, బసవరా జు, ఈరన్న తదితర సుమారు 30 మంది యువకులు జాతీ య రహదారి 167పై బైఠాయించారు. సుమారు గంటపాటు రహదారిపై ఆందోళన చేశారు. మా గ్రామానికి తాగునీరు ఇవ్వ ని సచివాలయ వ్యవస్థ ఎందుకంటూ తక్షణమే సచివాలయ ఉద్యోగులు వెళ్ళిపోవాలని కోరారు. గ్రామానికి తాగునీరు లేకపోవడంతో గ్రామ ప్రజలు పొలాల్లోని బోర్లు, వ్యవసాయబోర్ల వద్దనుండి నీరు తెచ్చుకుంటున్నట్లు యువకులు తెలిపా రు. గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తాగునీటి సమస్యపై పట్టించుకోవడం లేదంటూ ఆరోపించారు. .లేనిపక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## అత్యుత్తమ బోధనకు బైజూస్ ట్యాబ్‌లు: ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి..

**పల్లెపాడు(కోసిగి), జనవరి 22, ప్రభాతవార్త :** అత్యుత్తమ బోధనతో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో ఇప్పటికే ప్రతి పాఠశాలలో డిజిటల్, ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తుండడంతో పాటు తాజాగా విద్యార్థులకు ట్యాబ్‌ల ద్వారా అత్యుత్తమ విద్యాబోధన అందించాలనే సదుద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎనిమిదో తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను అందించడం జరిగిందని మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అన్నారు.. సోమవారం మండల పరిధిలోని పల్లెపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి-2 నాగేశప్ప అధ్యక్షతన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామలింగప్ప నేతృత్వంలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు శాంసంగ్ కంపెనీకి చెందిన బైజూస్ ట్యాబ్‌లను మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డితో కలసి ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల నుంచి ఎదురవుతున్న పోటీ, విద్యారంగంలో శరవేగంగా విస్తరిస్తోన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పాఠశాలలో కూడా ఆ దిశగా మార్పులకు అంకురార్పణ చేయడం జరిగిందన్నారు.. ఇందుకోసం మూడేళ్ల ముందస్తు ప్రణాళికలు రూపొందించారని తెలిపారు.. రాష్ట్ర స్థాయిలో తీసుకున్న విధాన పరమైన నిర్ణయాన్ని అమలు చేసే దిశగా క్షేత్రస్థాయిలో విద్యాశాఖ ద్వారా ఈ ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు.. ముఖ్యంగా కార్పొరేట్‌కు దీటుగా సామాన్య, మధ్య తరగతి వర్గాల విద్యార్థులకు మెళకువలు నేర్పించడమే ఈ ప్రణాళిక ఉద్దేశ్యమన్నారు.. భవిష్యత్తులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సీబీఎస్ఈ విధానం అమలు చేయాలనేది ప్రభుత్వ సంకల్పమని, ఇందుకు తొలి అడుగుగా ప్రతి విద్యా సంవత్సరంలో ఎనిమిదో తరగతి నుండి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.. ఈ మంచి కార్యక్రమంపై ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం జగనన్న నేతృత్వంలో మూడేళ్ల ప్రణాళికతో ముందడుగు వేస్తోందని ఆశాభావం వ్యక్తం చేసారు.. గత ముఖ్యమంత్రులు చేయని బృహత్తర పథకాన్ని జగనన్న విద్యారంగాన్ని చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు.. రాష్ట్రంలో పేద విద్యార్థులు సైతం కార్పొరేట్ పాఠశాలలో చదువుకోవలనే నాడు-నేడ పథకం కింద పాఠశాలలను అన్ని హంగులతో సిద్దం చేస్తున్నారన్నారు.. అనంతరం బైజుస్ ట్యాబ్‌లను విద్యార్థులకు అందింంచారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, యువ నాయకులు మఠం జగదీష్‌స్వామి, నాడిగేని నాగరాజు, బుల్లి నరసింహులు, మల్లికార్జునగౌడ్, దొడ్డి నరసన్న, మాజీ జెడ్‌పిటీసీ మంగమ్మ, సిఆర్‌పి ఉసేన్, పల్లెపాడు జెడ్‌పి పాఠశాల ఉపాధ్యాయులు రామమూర్తి, దస్తగిరిబాష, శ్రీధర్‌బాబు, ధనుంజయ, వేణుగోపాల్, వెంకటేష్, సురేంద్ర, వెంకటలక్ష్మి, యశోద, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా బాలరాముడి ప్రతిష్ఠ ఉత్సవాలు



**చాగలమర్రి, జనవరి22, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో అయోధ్యలో శ్రీ రామజన్మభూమి మందిరం నందు బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా రామాలయాల్లో ప్రతిష్ఠ వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం వారు ఇచ్చిన పిలుపు మేరకు శ్రీరాముడి ఆలయాల్లో భక్తులు భక్తిపారవశ ్యంతో ఉదయం నుండే శ్రీరామ సంకీర్తనలు ఆలపిస్తూ చెక్కభజన కార్యక్రమాలు నిర్వహిస్తూ రాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాగలమర్రిలోని గాంధీసెంటర్, పెద్దమకానం వీధి, బసవన్న కట్ట వీధి, భూమానగర్, రచ్చబండ వీధి, చింతలచెరువు, పెద్దవంగలి , చిన్నవంగలి, డీకొత్తపల్లె, ముత్యాలపాడు, ఎద్దబోధనం, చిన్నబోధనం, నేలంపాడు, మల్లెవేముల తదితర గ్రామాల్లో వెలసిన శ్రీరామ కోదండ రామాలయాల్లో ఒక పండుగ వాతావరణంలో భక్తులు అత్యధిక సంఖ ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండలంలోని కొత్తూరు గ్రామంలో రామాలయంలో గత ఏడాది గుండెపోటుతో మృతి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు అన్నాపురెడ్డి దస్తగిరిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు దస్తగిరిరెడ్డి, జయరామిరెడ్డి, వైసీపీ నాయకులు చిన్నపురెడ్డి జగదీశ్వరరెడ్డి, జమాల్‌రెడ్డి, తులసీశ్వరరెడ్డి, అన్నపురెడ్డి భాస్కర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డిలు సుమారు లక్ష రూపాయల వ్యయంతో సీతారాముల కళ్యాణం నిర్వహించి బ్రాహ్మణపల్లె భజన సంఘం భక్తాదులతో అత్యంత వైభవంగా భజనలు నిర్వహించి వచ్చిన భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని గ్రామస్థులు వీక్షించేందుకు వీలుగా ఆలయ సమీపంలో ఎల్ఈడీ టీవీని ఏర్పాటుచేసి అయోధ్యలో జరుగుతున్న ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తులకు ప్రత్యక్షంగా చూపించారు. అక్కడికి వచ్చిన భక్తులు, మహిళలు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్ర మాన్ని తిలకించి శ్రీ బాలరాముడి కృపపొంది ఆనందపారవశమయ్యారు. అక్కడికి వచ్చిన భక్తులందరికి అన్నపురెడ్డి దస్తగిరిరెడ్డి జ్ఞాపకార్థం భోజన వసతి కలి ్పంచారు. అలాగే అన్ని గ్రామాల్లో ప్రతిష్ఠ సందర్భంగా దేవాలయాలకు వచ్చిన భక్తులదరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల్లోని భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సంబరాలు



**కొలిమిగుండ్ల, జనవరి22, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలం లోని వివిధ గ్రామాల్లో అత్యంత చారిత్రాత్మకమైన అయోధ్య బాలరాముడి ప్రతిష్ఠ వేడుకను పురస్కరించుకుని పెద్దఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కొలిమిగుండ్లతోపాటు బెలుం, అంకిరెడ్డిపల్లె, కనకాద్రిపల్లె, ఎర్రగుడి, మీర్జాపురం, గొర్విమానుపల్లె తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి శ్రీరామ నామస్మరణ చేపట్టారు. విశ్వహిందు పరిషత్, సమరసతా సభ్యుల ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో శ్రీ సీతారామ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి గ్రామోత్సవ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త కె.పి.రాంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సా ంప్రదాయపద్దతిలో ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## వేడుకగా బాలరాముడి ప్రతిష్టా కార్యక్రమం



**గడివేముల, జనవరి22, ప్రభాతవార్త;** అయోధ్యలో సోమవారం బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా మండలంలోని బూజునూరులో గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక రామాలయంలో సరిగా అయోధ్యరాముడి విగ్రహ ప్రతిష్ట ముహూర్త సమయంలో పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం టీడీపీ మండల నాయకుడు పంట రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులందరికీ అన్నదానం చేశారు. సాయంత్రం సీతా లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరాముని పల్లకి సేవ నిర్వమించారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా పాల్గొని జై శ్రీరామ్ నినాదాలు చేశారు.

## పట్టణంలో దేవాలయాల్లో పూజలు అన్నదానము



**కోవెలకుంట్ల, జనవరి 22, ప్రభాతవార్త :** అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్టిను పురస్కరించుకుని కోవెలకుంట్ల పట్టణంలోని ఉన్న అన్ని దేవాలయాల్లో భక్తులు పూజలు చేపట్టారు. ముఖ్యంగా స్థానిక యస్‌టి కాలనీలో ఉన్న రామాలయంలో తెలుగు దేశం యస్‌టి సెల్ నాయకుడు పెనుగొండ రాజశేఖరు, దేవాలయాలంలో పూజలు చేసి భక్తులకు అన్నదానము కార్యక్రమము చేశారు అలాగే స్థానిక గాందీనగరులో ఓప్ స్థలములో శ్రీరాముని ప్రతిమను ఏర్పాటు చేసి పూజలు చేసి అన్నదాన కార్యక్రమము నిర్వహించారు, అలాగే అన్ని దేవాలయాల్లో కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

## ఓటర్ జాబితా విడుదల..జెడ్పిసీఈఓ నాసర రెడ్డి



**ఎమ్మిగనూరు క్రైం ,జనవరి 22 ప్రభాతవార్త:** వివిధ రాజకీయ పార్టీల నాయకులతో జెడ్పిసీఈఓ నాసర రెడ్డి ఎమ్మిగనూరు తహశీల్దార్ కె.ఆంజినేయులు అధ్వర్యంలో నియోజక వర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విడుదల చేసిన ఓటర్ జాబితాలో ఏమైనా ఆక్షేపణలు, అభ్యంతరాలుంటే బిఎల్ఓలకు తెలియచేయాలన్నారు. అభ్యంతరాలను స్వీకరించి పరిశీలన అనంతరం తుది ఓటర్ జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. ఎమ్మిగనూరు నియోజక వర్గంలో మొత్తం రెండు లక్షలా నలభై మూడువేల ఆరవై ఏడు మంది ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకునేందకు ఈనెల 26వ తేది నుంచి ఓటర్ నమోదు ఆన్‌లైన్ నందు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. అనంతరం వివిధ పార్టీల నాయకులకు ఓటర్ జాబితాను ఆయన అందచేశారు. ఈఆర్వోగా వచ్చినప్పటి నుండి వివిధ రాజకీయ నాయకులు సహకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ గురురాజ రావు, ఎమ్మిగనూరు నియోజక వర్గ మండల తహశీల్దార్లు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్టీ కమిటి అధ్యక్షులుగా సుంకన్న



**ప్యాపిలి జనవరి22(ప్రభాతవార్త):** నంద్యాల జిల్లా ఎస్టీ కమిటి అధ్యక్షులుగా ప్యాపిలికి చెందిన సుంకన్న నియమించారు. జిల్లా ఎస్టీ కమిటి అధ్యక్షులుగా నియమితులైన సుంకన్నను స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం వైకాపా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీల కమిటి అధ్యక్షునిగా ప్యాపిలికి చెందిన సుంకన్నను నియమించడం ఆనందంగా ఉందన్నారు. ఎస్టీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహమండలి చైర ్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, గడ్డం భువనేశ్వరరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్ల పల్లకిసేవ



**బనగానపల్లె రూరల్, జనవరి22, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్ర మైన యాగంటి శ్రీ ఉమామహేశ ్వర స్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా వైభవంగా పల్లకిసేవ నిర్వహించారు. ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅ మ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంక రించి పల్లకి నందు ఉంచి నందిమంపడంలో వేంచేపు చేసి ప్రత్యేక పూజల అనంతరం ఆల య ప్రాంగణంలో శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకిసేవ మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్‌బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.రామయ్య పాఠశాలలో అదనపు గదులు నిర్మించాలని వినతి



**ఆదోనిలీగల్, జనవరి22, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కాలనీలో ఎన్.రామయ్య పురపాలక ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణణ పనులకు నిధులు రాకపోవడంతో మధ్యలోనే నిలిచిపోయాయని, వెంటనే అదనపు గదుల నిర్మాణం పనులు జరిగేలా చూడాలని బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ అన్నారు. ఈ మేరకు వైఎస్సార్సీపీ యువ నాయకులు, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు జయమనోజ్‌రెడ్డిని సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాల్డఉతూ ప్రస్తుతం పాఠశాలలో 106 మంది విద్యార్థులు చదువుతున్నరన్నరు. నలుగురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. గత యేడాది నాడు నేడు రెండో విడత కింద రూ.42 లక్షలు మంజూరు చేసిందని, ఇప్పటివరకు రూ.8 లక్షలు విడుదల చేశరన్నారున నెల రోజులుగా నిధులు రాకపోవడంతో భవన నిర్మాణం పనులు మధ్యలోనే ఆగిపోయాయన్నరు. విద్యార్థులకు రేకుల షెడ్‌లోనే తరగతులు కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, సాగర్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెను భగ్నం చేసిన రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని ఖండించాలి - సీఐటీయు

**బేతంచెర్ల, జనవరి22, ప్రభాతవార్త:** సమస్యలను పరిష్కరించాలని నిరవధిక నిరాహార దీక్షలో ఉన్న అంగన్‌వాడీ నాయకురాళ్లతోపాటు వేలాది మంది అంగన్‌వాడీ ఉద్యోగులను అర్థరాత్రి అమానుషంగా అరెస్ట్ చేయడాన్ని ప్రతిఒక్కరు ఖండించాలని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి వై.బి.వెంకటేశ్వర్లు, సీఐటీయు జిల్లా ఉపాధ ్యక్షులు ఎల్లయ్యలు పిలుపునిచ్చారు. ఈ అక్రమ అరెస్ట్‌లను వారు తీవ్రంగా ఖండిస్తూ పట్టణంలోని పాతబస్టాండ్ నందు అన్ని సీఐటీయు సంఘాలతో కలిసి రా ష్ట్ర ప్రభుత్వానిక వ్యతిరేకంగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డ ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని 42 రోజులుగా శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్నా సమస్యలను పరిష్కరించకుండా అంగన్‌వాడీ మహిళలను బెదిరించడం జరుగుతుందని వారన్నారు. కోటి సంతకాల సేకరణతో జగనన్నకు చెబుదామని కార్యక్రమాన్ని తీసుకుని జగన్‌మోహన్‌రెడ్డికి కోటి సంతకాలను ఇచ్చేందుకు విజయవాడకు వెలుతున్న అంగన్‌వాడీ అక్కాచెల్లెమ్మలను ఎక్కడ పడితే అక్కడ అరెస్ట్‌చేసి నిర్బంధించడం దారుణమన్నారు. 21వ తేది విజయవాడలో శాంతియుతంగా నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీ నాయకురాళ్లను సీఐటీయు నాయకులను తెల్లవారుజామున 3గంటల సమయంలో డీసీపీ విశాల్‌గున్నీ ఆధ్వర్యంలో దౌర్జన్యంగా వందలాది మంది పోలీసులు టెంట్‌ను పీకివేసి విద్యుత్ సరఫరాను నిలిపివేసి మహిళలని చూడకుండా అమానుషంగా ప్రవర్తించడం దారుణమన్నారు. మహిళల పట్ల మగ పోలీసులు దురుసుగా వ్యవహరించడం మీడియా పట్ల సైతం అదే విధంగా వ్యవహరించడం దారుణమన్నారు. తక్షణమే అరెస్ట్‌చేసిన అంగన్‌వాడీలను విడుదల చేసి సమస ్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధుశేఖర్, మహేశ్వరరెడ్డి, సిహెచ్ మద్దిలేటిస్వామి, రాజాబాబు, పలువురు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం



**మహానంది, జనవరి 22, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో వైభవంగా సీతారా ముల కళ్యాణోత ్సవం ఆల య వేదపండితులు రవిశంకర్ అవధాని అధ్వ ర్యంలో ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ధర్మక ర్తల మండలి అధ్వర్యంలో పూజకార్యక్ర మా లు నిర్వహించారు. అయోధ్యలోని రామజన్మభూమిలో రాములవారి పునఃప్రతిష్ట జరుగుతున్న సం దర్భంగా అదేమూహుర్తంలో లోకసౌభాగ్యం కోసం సీతారాముల కళ్యాణోత ్సవం నిర్వహించారు. భక్తుల సహకారంతో నగర సంకీర్తనలు, శ్రీరామభజనల అనంతరం కళ్యాణోత ్సవం నిర్వహించారు. ఈకార్యక్ర మంలో ఆలయ ధర్మకర్తలు గంగిశెట్టి మల్లిఖార్జున, ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామ్‌లాల్ విగ్రహాప్రతిష్ట సందర్బంగా మదర్‌మోడల్ స్కూల్ విద్యార్థులు కోలాటం



**అవుకు, జనవరి 22, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని మదర్‌మోడల్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు సోమవారం అయోధ్యలో శ్రీరాముని మందిరం, రామ్‌లాల్ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా పట్ట ణంలో నిర్వహించిన శ్రీరాముడి గ్రామోత ్సవంలో కోలాటం అడారు. శ్రీరాముడి గ్రామోత ్సవం మొదటగా శ్రీచెన్నకేశవస్వామి ఆలయం నుండి మొదలయి సెంటర్, మండపం మీదుగా మున్నామార్కెట్ బస్టాండ్ మీదుగా నిర్వహించారు. ఈసందర్భంగా మదర్‌మోడల్‌స్కూల్ విద్యార్థులు శ్రీరాముని విగ్రహం ముందు కోలాటం అడారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవుకు మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, వైసీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాములకు అభిషేకం

**- రామాలయాల్లో ప్రత్యేక పూజలు - ఎల్ఈడీ స్క్రీన్ల పై లైవ్ ప్రసారాలు**

**- గ్రామాల్లో అయోధ్య బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సంబరాలు**



**బనగానపల్లె, జనవరి 22, ప్రభాతవార్త :** బనగానపల్లె మండలంలో సోమవారం అయోధ్య రామమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం జరుపుతున్న సందర్భంగా అంగరంగ వైభవంగా అయోధ్య శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా వేకువజాము నుంచే శ్రీ సీతారాములకు అభిషేకాలు, పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అలాగే అయోధ్య బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఎల్ఈడీ స్క్రీన్ల పై ప్రత్యక్ష ప్రసారాన్ని గ్రామంలోని పెద్దల ఆధ్వర్యంలో, మండలంలోని ఆయాగ్రామాల ప్రజలు, పట్టణంలోని ప్రజలు ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అయోధ్యలో జరిగే మహోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు కూరగాయల మార్కెట్‌లో ఎస్‌కేఆర్ బ్రదర్స్, పొట్టిశ్రీరాముల విగ్రహం వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక భారీ ఎల్ఈడీ స్రీ ్కన్లను ఏర్పాటు చేశారు. అలాగే మండలంలోని యాగంటిపల్లె గ్రామంలోని ప్రజలు వీక్షించేందుకు గ్రామంలోని సచివాలయం నందు ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. అలాగే పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం, బోయపేట రామాలయం, మంగళవారంపేట రామాలయం, నాయిబ్రాహ్మణకాలనీలోని రామాలయం, శ్రీఅయ్యప ్పస్వామి దేవాలయం పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. అన్ని రామాయాలు, దేవాలయాల్లో ఆయా ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎక్కడ చూసిన రామనామ సంకీర్తనలు మిన్నంటాయి. మండలంలోని బీరవోలు, పలుకూరు, పాతపాడు గ్రామాల్లో అయోధయ బాలరాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకలు అత్యంత భక్తిభావంతో జరుపుకున్నారు. ప్రాణప్రతిష్ఠ వేడుకల సందర్భంగా పట్టణం మరియు మండలంలోని పలు ఆలయాల్లో భక్తులకు దాతలు అన్నదానసంతర్పం నిర్వహించారు. అక్కడికి వచ్చిన భక్తులకు స్వామివారి ప్రసాదం అందజేశారు. అనంతరం పట్టణం, గ్రామాల్లో పురవీధుల్లో సీతారాములకు ఊరేగింపు ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

